## నేడు ఆసరా పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి మంత్రి రాక..

**ఎంపీపీ తూడి మేఘారెడ్డి..**



**పెద్దమందడి,సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:** మండల పరిధిలోని జగత్పల్లి, మనిగిళ్ల, పెద్దమందడి గ్రామాల్లోని లబ్దిదారులకు నూతనంగా మంజూరైన ఆసరా పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరు కానున్నారని ఎంపీపీ తూడి మేఘారెడ్డి తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం 2.30గంటలకు జగత్పల్లి, మనిగిళ్ల, బుగ్గపల్లి తాండాలో, 3గంటలకు పెద్దమందడిలో, సాయంత్రం 4గంటలకు పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి మంత్రి హాజరౌతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మెన్ లోక్‌నాథ్ రెడ్డి తో పాటు జిల్లా అధికారులు హాజరవుతారని మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లు ప్రజాప్రతినిధులు, టీఆర్ఎస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## టీఎస్ ఎస్ఎల్‌టిఏ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిగా గద్వాల కృష్ణయ్య, అమర్‌నాథ్ ఎన్నిక..





**వనపర్తి ప్రతినిధి,సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా గద్వాల కృష్ణయ్య, జె.అమర్‌నాథ్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని తెలంగాణ నాన్‌గెజిటెడ్ ఉద్యోగ భవనంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు చక్రవర్తు శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి గౌరీశంకర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు చక్రవర్తుల శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పండిత పదోన్నతులు పండితుల హక్కు అని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ని నిలబెట్టుకోవాలని పదోన్నతులు కల్పించడంలో ముఖ్యమంత్రి కట్టుబడి ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. సంఘం కోశాధికారిగా బి.వెంకటయ్య, గౌరవ అధ్యక్షులుగా గిరిరాజాచారి, ఉపాధ్యక్షులుగా షఫీ, మహిళా ఉపాధ్యక్షురాలు గా శశికళ, ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా నుండి పలువురు సంఘం నాయకులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో వినాయక నిమజ్జనం జరుపుకోవాలి..

**మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు ఎత్తం కృష్ణయ్య**



**వీపనగండ్ల, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:** వీపనగండ్ల మండలంలోని వివిధ గ్రామాలలో వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ప్రజలు జరుపుకోవాలని రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు ఎత్తం కృష్ణయ్య కోరారు. శనివారం మండంలోని పుల్గర్‌జర్ల గ్రామంలో శ్రీవినాయక యూత్, గణేష్ ఉత్సవాల్లో పాల్గొన్న ఆయన మాట్లాడారు తూముకుంట సింగిల్‌విండో డైరెక్టర్ జెట్టి సూర్య నారాయణ, జె.నారాయణ, టీఆర్ఎస్ నాయకులు పాల్గొనడం జరిగింది. శ్రీ వినాయక వారు శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా వచ్చే సంవత్సరం జె.నారాయణ టీఆర్ఎస్ నాయకులు వినాయక విగ్రహం ఇప్పిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఎత్తం కృష్ణయ్య 50 కేజీల బియ్యం అన్న దానం కొరకు ఇస్తానని హామీ ఇవ్వడం జరిగింది, వీరాకా పుల్గర్‌జర్ల వినాయక బృందం ధన్యవాదాల తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ వినాయక బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వీర వనిత చాకలి ఐలమ్మ వర్ధంతి..

**పెబ్బేరు,సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:** వీర వనిత చాకలి ఐలమ్మ 37వ వర్ధంతిని రజక సంఘం ఆధ్వర్యంలో పెబ్బేరు మండల కేంద్రంలో యువ నాయకులు రజక నరసింహ అధ్యక్షతన మండల రజక నేత సూరన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి మాజీ సర్పంచ్ అక్కి సుశీల హాజరై వీర వణితకు పూలమాలలు వేసి నివాళి అర్పిస్తూ ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు రజాకారులను తరిమి కొట్టడం కోసం పోరాటం చేశారని, సాయుధ రైతాంగ పోరాటాన్ని కూడా చేసి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆమె చేసిన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ వర్ధన్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు రంజిత్ కుమార్, మాజీ సర్పంచ్ వెంకటేష్ సాగర్, టౌన్ యూత్ ప్రెసిడెంట్ రణధీర్ రెడ్డి, సీనియర్ నాయకులు గంధం సునీల్, యూత్ నాయకులు భాను ప్రకాష్, హేమంత్ రెడ్డి, ప్రవీణ్, సంఘం నేతలు మారేనా, బాలయ్య, పేరూరి రాజు, పేరూరి చంద్రుడు, ఇటిక్యాల జయన్న, ఆర్.రాముడు, డి.దస్తగిరి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ 37వ వర్ధంతి..

**దొరతనంపై తిరగబడ్డ..తెలంగాణ అగ్నికణం చాకలి ఐలమ్మ..**



**వనపర్తి టౌన్,సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో చాకలి ఐలమ్మ 37వ వర్ధంతిని టీజేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా వాగ్గేయకారుడు రాజారామ్ ప్రకాష్ మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల పోరాట సూర్ఫిర్తిని ప్రపంచానికి చాటిన తెలంగాణ వీరవనిత కమ్యూనిస్టుల యోధురాలు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరవనిత మహిళాలోకానికి స్ఫూర్తినిచ్చిన ధీరవనిత చాకలి ఐలమ్మ. రజాకార్లను, దొరలను ఎదిరించి ఎందరో రైతులను పోరాట బాట పట్టించి దున్నేవాడిదే భూమి అనే ధైర్యాన్ని నింపి ప్రాణాలను పణంగా పెట్టి ఎదురొడ్డి నలిచిన ధీరవనిత రాణి రుద్రమదేవి, ఝాన్సీ లక్ష్మీ బాయి, మగువ సావిత్రి బాయిల స్ఫూర్తితో నడిచింది చాకలి ఐలమ్మ, బందూకు చేతబట్టి దొరల గెండెల్లో సింహ స్వప్నమై గర్జించి సాయుధ పోరాటాన్ని నడిపి రోకలిబండ చేతబూని దొంగలను, భూస్వాములపై తిరగడబ్బ వ్యక్తి చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కవి శ్రేష్టుడు, వ్యాఖ్యాత డా.నాయకంటి నరసింహ శర్మ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి తగవుల వెంకటస్వామి, కవి గాయకుడు విభూది ఈశ్వర్, బేడబుడగ జంగాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు శిరిగిరి మన్యం, ఉపాధ్యక్షుడు గగనం శేఖర్, కళాకారుడు దప్పు నాగరాజు తదితరులు పాల్గొన్నారు. షర్మిలా..నీది పాదయాత్రకాదు..ఫ్యాషన్ షో

## కేసీఆర్‌ను విమర్శిస్తే ప్రజలు తగిన బుద్ది చెబుతారు..

**21 ఏళ్లు తెలంగాణ ఉద్యమం చేసిన చరిత్ర నిరంజన్ రెడ్డి ది..**

**దోపిడీ వ్యవస్థను కాపాడుకునేందుకే పాదయాత్ర..**

**టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్**



మాట్లాడుతున్న టీఆర్ఎస్ గట్టు యాదవ్

**వనపర్తి ప్రతినిధి,సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:** ప్రజా ప్రస్థాన పాదయాత్ర పేరుతో వైఎస్ షర్మిల చేస్తున్నది పాదయాత్రలా లేదని..ఫ్యాషన్ షో లా ఉందని టీఆర్ఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షుడుగట్టు యాదవ్ విమర్శించారు. శనివారం టీఆర్ఎస్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్ తో కలిసి ఆయన మాట్లాడారు. ఊరి బయటి నుండి ఊళ్లోకి నడిస్తేనే పాదయాత్ర అవుతుందా అని ప్రశ్నించారు. తెలంగాణ జాతికి నీకు సంబంధం ఏంటని ప్రశ్నించారు. ఆధ్ర దోపిడి నుంచే తీవ్ర నష్టం జరిగిందన్నారు. వైఎస్ఆర్ తెలంగాణ ప్రజల గుండెల్లో ఇంకా నిలిచే ఉందని మాట్లాడుతున్నావని.. తెలంగాణ సొత్తును దోచుకొని జగన్ కంపెనీల్లో పెట్టుబడులు పెట్టిన ఘనత వైఎస్ఆర్ ది అని అన్నారు. తెలంగాణ కు రాజన్నకు ఏం చేసిండని..పోతిరెడ్డిపడు నీటిని ఆంధ్రాకు తీసుకెళ్లి తెలంగాణకు అన్యాయం చేశాడని అన్నారు. తెలంగాణలో ప్రాజెక్టులు శంకుస్థాపనలకే పరిమితం చేసి ఆంధ్రాలో మాత్రం ప్రాజెక్టులు పూర్తి చేశాడని విమర్శించారు. తెలంగాణలో పెండింగ్ పనులు పూర్తి చేసి నీళ్లు పారించిన ఘనత కేసీఆర్ ది అని అన్నారు. కేసీఆర్ ది రాక్షస పాలన అంటూ ఇష్టం వచ్చినట్లుగా విమర్శిస్తున్న షర్మిల మీది ఫ్యాక్షన్ ఫ్యామిలీ కాదా అని..మీ తాత నుంచి ఇప్పటి వరకు ఎంత మంది బలితీసుకున్నారో సమాజానికి తెలుసన్నారు.మా జాతిపిత కేసీఆర్ ను విమర్శిస్తే తెలంగాణ సమాజం తగిన బుద్ది చెబుతుందని హెచ్చరించారు. ఫామ్ హౌస్‌లు నిర్మించుకున్నారని కేసీఆర్ ని, మంత్రి నిరంజన్ రెడ్డి ని విమర్శిస్తున్న షర్మిల..మీ అన్నకు బెంగుళూరులో, హైదరాబాద్‌లో పెద్ద భవనాలు, ఆస్తులు ఎక్కడి నుండి వచ్చియని ప్రశ్నించారు. 21ఏళ్లు తెలంగాణ ఉద్యమం చేసి సొంత డబ్బులను ఖర్చు చేసిన చరిత్ర నిరంజన్ రెడ్డి దని అన్నారు. వనపర్తి ప్రజల కష్టాలు తెలిసిన వ్యక్తిగా ప్రాంత అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తూ జిల్లా ను సస్యాశ్యామలం చేసిన చరిత్ర నిరంజన్ రెడ్డిదని అన్నారు. పాదయాత్రకు రోజుకు రూ.14లక్షలు ఖర్చు చేస్తున్న షర్మిలలకు ఎక్కడికి నుండి డబ్బులు వస్తున్నాయని ప్రశ్నించారు. అక్రమంగా నిర్మించుకున్న దోపిడి వ్యవస్థను కాపాడుకునేందుకే తెలంగాణ లో పాదయాత్ర చేస్తున్నారని విమర్శించారు. తెలంగాణకు అడ్డుపడడం గమనిస్తున్నారని అన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి నిరంజనన రెడ్డి పై చేసిన విమర్శలను ఉపసంహరించుకోని క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ తన నాన్న-అన్న లాగా పాదయాత్ర చేస్తే సీఎం అవుతానని షర్మిల కలలు కంలున్నారని తెలంగాణ ప్రజలుఅంత అమాయకులు కారని అన్నారు. అసెంబ్లీ గేటు కూడా తొక్కనివ్వరని అన్నారు. నీ అన్నతో ఆస్థి తగాదాలు తేల్చుకోలేక తెలంగాణపై పడ్డారని విమర్శించారు. డబ్బులిచ్చి పాదయాత్ర సభలకు జనాలను తరలిస్తున్నారని విమర్శించారు. తన కూతుళ్ల డబ్బులు పంపిస్తేనే తెలంగాణ ఉద్యమానికి ఖర్చు పెట్టిన చరిత్ర నిరంజన్ రెడ్డి ది అని అన్నారు. సీఎం ను, మంత్రి ని విమర్శిస్తే ప్రజలే బుద్ది చెప్తారని అన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ పాకనాటి కృష్ణ, నాయకులు శరవంద, ఎల్ఐసి కృష్ణ, రహీం, గౌడ నాయక్, జేఏసీ నాయకుడు వేణుగోపాల్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# 10 లక్షల మందికి కొత్త పెన్షన్లు ఇచ్చిన ఘనత కేసీఆర్ దే..



మాట్లాడుతున్న వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి



హాజరైన లబ్దిదారులు

**గోపాల్‌పేట,సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:** రాష్ట్రంలో 10లక్షల మందికి కొత్త పెన్షన్లు అందజేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావుకే దక్కిందని వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. శనివారం గోపాల్‌పేట మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఆసరా పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఊళ్లో ఎవరైనా చస్తే తప్ప పెన్షన్ రాని పాలన నుండి బ్రతికి ఉన్న మనుషులకు పించన్లు ఇస్తున్న ఘనత తెలంగాణ ప్రభుత్వానిదేనని గతం పాలకుల హయాంలో రూ.200 పెన్షన్లు ఇచ్చే వారని నేడు రూ.2వేల అందజేస్తున్నామని వివరించారు. రాష్ట్రంలో 80లక్షల ఎకరాలకు సాగునీరు ఇచ్చి 50లక్షల మందికి పెన్షన్లు ఇచ్చిన తెలంగాణ ప్రభుత్వం అని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ అభివృద్ది ని చూసి ఓర్వలేక దేశంలోని కొన్ని శక్తులు తెలంగాణ మీదకు కొందరిని ఉసకొలుపుతున్నారని విమర్శించారు. పాలన రాదన్న స్థితి నుండి దేశ పాలనకు దిక్సూచిలా నిలిచామన్నారు. తెలంగాణ లో కొందరు అహంకారంతో యాత్రలు చేస్తున్నారని అడ్డగోలుగా దోచుకున్న అక్రమ సొమ్ముతో కిరాయి వారితో పూలు చల్లించుకుంటున్నారని అన్నారు. తెలంగాణ గడ్డ మీద అహంకారంతో యాత్ర చేస్తూ తెలంగాణ వారిని దూషించడం ఎంత వరకు సమంజసం అని అన్నారు. తాను22 ఏళ్లుగా తెలంగాణ జెండా పట్టుకొని ప్రజల మధ్య ఉంటూ ప్రజల ఆకాంక్ష కోసం కొట్లాడిన ఉద్యమకారుడినని అన్నారు. వనపర్తి నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు సాగు నీరు అందించి రైతులకు మేలు చేసినట్లు తెలిపారు. రాజన్న బిడ్డ అని చెప్పుకునే నీవు రేపు మునుగోడులో పోటీ చేసి నీ సత్తా ఏమిటో చూపించాలని మంత్రి విమర్శించారు. అక్రమ ఆస్తుల అహంకారంతో వ్యక్తిగతంగా దూషిస్తే ఒక్క మాటకు వంద మాటలు అంటామన్నారు. రక్తపు కూడు తిని పెరిగిన చరిత్ర మీదని గుర్తు చేశారు. గోపాల్‌పేట మండలంలో మొత్తం 1331 మందికి కొత్తగా ఆసరా పెన్షన్లు లబ్దిదారులకు గుర్తింపు కార్డులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మెన్ లోక్‌నాథ్ రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఎంపీపీ సంధ్య, జడ్పీటీసీ మందా భార్గవి, సర్పంచ్ శ్రీనివాసులు, ఇన్చార్జ్ ఎంపీడీఓ హుసేనప్ప, వైఎస్ ఎంపీపీ చంద్రశేఖర్, రైతు బంధు మండలఅధ్యక్షుడు తిరుపతయ్య యాదవ్, కోఆప్షన్ సభ్యుడు మతిన, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోదండం, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ, జడ్పీటీసీ లు, పెద్ద మొత్తంలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## షర్మిలమ్మ నోరు అదుపులో పెట్టుకో..

**తెలంగాణ ప్రజలు తగిన రీతిలో నీకు బుద్ది చెప్పడం ఖాయం..**

**మంత్రి నిరంజన్ రెడ్డి పై చేసిన ఆరోపణలు అవివేకం..అర్ధరహితం..**

**షర్మిల ఆరోపణలను ఖండించిన జడ్పీటీసీ రఘుపతి రెడ్డి..**



**పెద్దమందడి,సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:** వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు షర్మిల శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలో జరిగిన రోడ్ షోలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిపై చేసిన ఆరోపణలు అవివేకం, అర్ధరహితం అని పెద్దమందడి జడ్పీటీసీ రఘుపతి రెడ్డి అన్నారు. మంత్రిపై చేసిన వాఖ్యలను ఆయన ఖండించారు. వెంటనే ఆమె చేసిన ఆరోపణలను వెనక్కితీసుకొని మంత్రికి క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యమంత్రి గా ఉన్న తన తండ్రి రాజశేఖర్ రెడ్డి తెలంగాణ కు చేసిన అన్యాయం సరిపోదన్నట్లుగా తెలంగాణ రాష్ట్రం పై ఈ ప్రాంత పాలకులపై విషం కక్కేందుకు షర్మిల పాదయాత్రలు చేస్తుందని ఆయన విమర్శించారు. తమ నాయకుడు నిరంజన్ రెడ్డి గత 20 సంవత్సరాలుగా తెలంగాణ కోసంఏ స్థాయిలో పోరాడి రాష్ట్రాన్ని సాధించుకున్నారో రాష్ట్ర ప్రజలందరికి తెలుసన్నారు ఉమ్మడి పాలమూరు అభివృద్ది కోసం తమ నాయకుని కృషి ని జిల్లా ప్రజలు, రైతులు యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అభినందిస్తున్నారని ఆయన తెలిపారు. షర్మిలకు తెలంగాణ ప్రజలు రాబోయే ఎన్నికల్లో తగిన రీతిలో బుద్ది చెప్పడం ఖాయమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రం నుండి షర్మిల పార్టీని తరిమికొట్టడం దగ్గరో ఉందని ఆయన అన్నారు.

## వెల్టూరు ను మండల కేంద్రంగా ఏర్పాటు చేసేదాకా ఉద్యమిద్దాం..

**మంత్రి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి.. బీజేపీ రాష్ట్ర కార్యవర్గవర్గ సభ్యులు బి.కృష్ణ**



మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.కృష్ణ

**పెద్దమందడి,సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:** వెల్టూరు గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేసే దాకా అచలపక్ష రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఎంతైన ఉందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.కృష్ణ పిలుపునిచ్చారు. శనివారం 44వ జాతీయ రహదారి వెల్టూరు స్టేజీ దగ్గర గత కొన్ని రోజులుగా కొనసాగుతున్న రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని బీజేపీ నాయకులతో కలిసి ఆయన సందర్శించి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెల్టూరు ను మండలంగా ఏర్పాటు చేస్తానని గ్రామస్తులకు ఇచ్చిన హామీని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నిలబెట్టుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. వెల్టూరు గ్రామంలో అన్ని సౌకర్యాలు ఉన్నాయని మండల కేంద్రంగా ఏర్పాటు చేయడం వల్ల చుట్టు పక్కల గ్రామాల ప్రజలకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని ఆయన అన్నారు. వెల్టూరును మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని కోరుతున్న వివిధ గ్రామాల ప్రజల డిమాండ్ లో న్యాయం ఉందని ఈ దీక్షకు బీజేపీ ఆధ్వర్యంలో సంపూర్ణ మద్దతు ప్రకటిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి పరుశురాం, అధికార ప్రతినిధి బచ్చు రాము, రాష్ట్ర దళిత మోర్చ నాయకులు సాయిరాం, పెబ్బేరు, కొత్తకోట మండలాల అధ్యక్షులు భగవంత్, శ్రీకాంత్ రెడ్డి, జేఏసీ నాయకులు రమేష్, తిరుపతయ్య, సతీష్, కాంగ్రెస్ నాయకులు జగదీశ్వర్ రెడ్డి, డి.శేఖర్, కె.కొండన్న, ఉదయ్ సాగర్, కృష్ణా రెడ్డి, ఆంజనేయులు, శ్రీనివాసులు, బాల్‌నర్సప్ప, కురుమన్న, సాయిలు, వెంకటేష్, బాలరాజు, కురుమూర్తి, చిన్నయ్య, కురుమన్న, నారాయణ, బాలస్వామి, రాములు, చాకలి రాజు, సాయిలు, శ్రీను సాగర్ తదితరులు ఉన్నారు.

## ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలి..

**వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షురాలు పద్మ**



సమావేశంలో మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పద్మ

**వీపనగండ్ల,సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:** ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పద్మ కార్యకర్తలకు పిలునిచ్చారు. మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామంలో శరివారం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా రెండవ మహాసభలు గోవర్ధనగిరి గ్రామంలో అక్టోబర్ 20,21 తేదీల్లో నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆహ్వానం సంఘం సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి సంఘం జిల్లా అధ్యక్షుడు రాజు అధ్యక్షత వహించారు. చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం సాగిన పోరాటంలో చాకలి ఐలమ్మ అమరులు అయ్యారని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. వీర తెలంగాణ సాయుధ పోరాటం బీజేపీ విమోచన దినంగా వక్రీకరించడం జరుగుతుందని విమర్శించారు. వీర తెలంగాణ పోరాటంలో 30వేల మంది అమరులైన 10లక్షల ఎకరాల భూములు పేదలకు పంచిన ఘనత ఎర్రజెండా కి దక్కిందని పేర్కొన్నారు. ప్రభుత్వం పేద ప్రజలకు ఇచ్చే సంక్షేమ పథకాలు కోత విధించాలని కుట్ర చేస్తుందని దీని తిప్పికొట్టేందుకు పోరాటాలు నిర్వహించాలన్నారు. బడా కార్పోరేట్ సంస్థలకు రూ.10లక్షల కోట్ల రాయితీలు కల్పిస్తుందని అన్నారు. వ్యవసాయ కార్మికులకు సమాన వేతనం కల్పించాలని డిమాండ్ చేశారు. పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరల వల్ల గ్యాస్ ధరల వల్ల సామాన్యులపై పెనుభారం కేంద్ర ప్రభుత్వం పని చేస్తుందని విమర్శించారు. ఎరువుల ధరలను పెంచి రైతులకు గిట్టుబాటు కల్పించడం లేదని కేరళ ప్రభుత్వం క్వింటాలుకు రూ.750 ఘనంగా బోనస్ ఇవ్వడం జరుగుతుందని ఇక్కడ కేసీఆర్ మాం ఆ ఊసే ఎత్తడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్, మేకల ఆంజనేయులు, మహబూబ్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

## మర్రికుంట చెరువు ను కాపాడండి..

**అక్రమార్కుల చెర నుండి విడిపించి అన్యాక్రాంతం కాకుండా ఆధునీకరణ చేయాలి..అచలపక్ష ఐక్యవేదిక నాయకులు**



ప్రాంతాన్ని పరిశీలిస్తున్న నాయకులు

**వనపర్తి టౌన్,సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:** గత సంవత్సరంలో వరదలు వచ్చినప్పుడు మర్రికుంట చెరువునుండి రోడ్డుపై వరద వెళ్లడంతో అక్కడున్న ఇల్లు కాలనీలు ముంపునకు గురై ప్రజలు నానా ఇబ్బంది పడుతున్న సమ యంలో జిల్లా కలెక్టర్,రెవెన్యూ అధికారులు,మున్సిపల్ అధికారులు,ఇరిగేషన్ అధికారులు కలిసి సర్వే చేసి మర్రికుంట చెరువులోని ఎఫ్‌టిఎల్ ప్రాంతాన్ని బఫర్‌జోన్ ప్రాంతాన్ని గుర్తించి వాటిని రక్షించి ఈ చెరువు అలుగు నుంచి రాజనగరం అమ్మ చెరువు వరకు 40 ఫీట్ల కాలువలు గుర్తించి వాటి పనులు ఒక సంవత్సరంలోగా పూర్తి చేస్తామని ఇచ్చిన మాటకు, సంవత్సరం అయిపోయిన సందర్భంగా శనివారం అచలపక్ష ఐక్యవేదిక మర్రికుంట చెరువును దాని పరిసర ప్రాంతాలను సందర్శించి, గత సంవత్సరం కలెక్టర్ ఇచ్చిన మాట ఏమైందని ప్రశ్నించారు. అలాగే అక్రమ కట్టడాలు అక్రమ రియల్ ఎస్టేట్ వెంచర్లు ఇంతవరకు తొలగించకపోవడం శోచనీయమని అన్నారు. ఇందులో ఇరిగేషన్ రెవెన్యూ, మున్సిపల్ అధికారుల అలసత్వం కూడా ఉందని, రియల్ ఎస్టేట్ దారులకు, అక్కడ కట్టిన అక్రమ నిర్మాణదారులకు వారికి పర్మిషన్ ఇప్పించారని అనుకోవాల్సి ఉంతేనని అని ఎద్దేవ చేశారు. లేకుంటే వెంటనే అక్రమ నిర్మాణాలు తీసివేసి అక్రమ రియల్ ఎస్టేట్ వెంచర్లు వేసిన వారిపై చర్యలు తీసుకొని అక్కడి నుండి 40ఫీట్ల కాలువా, లేక 30ఫీట్ల కాలువను అది కాదు అనుకుంటే 25 ఫీట్ల కాలువను తీసుకొని అమ్మచెరువు వరకు వేయవలసిందిగా రోడ్డుపై, కాలనీలో ఉండే ప్రజలకు రక్షణ కల్పించవలసిందిగా జిల్లా కలెక్టర్ షేక్‌యాస్మిన్ బాషా,రాష్ట్రవ్యవసాయశాఖ మంత్రి నిరంజన్ రెడ్డిని అచలపక్ష ఐక్యవేదిక కోరుతుందని తెలిపారు. లేని యెడల వచ్చే నుల వరకు దీనిపై చర్య తీసుకోకుంటే పై అధికారులకు గానీ అది కాకుంటే న్యాయస్థానాన్ని గాని ఆశ్రయించవలసి వస్తుందని హెచ్చరించారు. వనపర్తిలోని అభివృద్ధిలో భాగంగా రోడ్డు పక్కనే ఉన్న ఈ చెరువును కూడా మినీ ట్యాంక్ బండ్ చేస్తే ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని, ఇక్కడి నుండి బయటకు వెళ్లే నీటిని సరియైన కాలువల ద్వారా అమ్మ చెరువుకు తరలిస్తే బాగుంటుందని అచలపక్ష ఐక్యవేదిక డిమాంగన చేసింది.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు సతీష్ యాదవ్, ప్రధానకార్యదర్శి చిరంజీవి,ఉపాధ్యక్షుడు జయరాములు,కార్యదర్శి రమేష్, ఆత్మకూరు అడ్వకేట్ ఆంజనేయులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం..



**అమరచింత,సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన అమరచింత మండలంలోని మస్తీపూర్ గ్రామంలో ఉపాధ్యాయులుగా పని చేస్తున్న ఎస్‌డి.అగ్రిప్పను శనివారం అమరచింత మున్సిపల్ కేంద్రంలో హైస్కూల్ గ్రౌండ్‌లో టీఎస్‌యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులు ఎస్‌డి.అగ్రిప్ప ను పూలమాలలు శాలువా తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా నాయకులు ఎం.శ్రీనివాసులు, ఎన్ రాములు, బిటి.కిరణ్, తోటి ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంపీపీ చొరవతో కేజీబీవీ కిచెన్ షెడ్డుకు మరమ్మత్తు..



**పెద్దమందడి,సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:** ఎంపీపీ తూడి మేఘారెడ్డి చొరవతో మండల కేంద్రంలో ఉన్న కస్తూర్బా పాఠశాలలో ఉన్న కిచెన్ షెడ్డుకు మరమ్మత్తు చేసినట్లు ఎస్‌ఓ లక్ష్మీదేవమ్మ తెలిపారు. గత రెండు నెలల క్రితం పాఠశాలలో ఉన్న మౌళిక వసతులను పరిశీలించేందుకు ఎంపీపీ రాగా ఎస్‌ఓ లక్ష్మీదేవమ్మ కిచెన్ షెడ్డు లో పై కప్పు పూర్తిగా ధ్వంసం అయినట్లు ఎంపీపీ దృష్టికి తీసుకెళ్లగా అందుకు స్పందించిన ఎంపీపీ తన నిధుల నుండి కిచెన్ షెడ్డులో పై కప్పు రేకులు ఏర్పాటు చేయాలని స్థానిక సర్పంచ్ వెంకటస్వామి ని ఆదేశించడంతో సర్పంచ్ మరమ్మత్తు చేశారు. సమస్యను తన దృష్టికి తీసుకెళ్లిన వెంటనే పరిష్కరించిన ఎంపీపీ కి ఎస్‌ఓ మరియు సిబ్బంది, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలి..

**రజక సంఘం అధ్యక్షుడు డ్రైవర్ శ్రీనివాసులు**



**అమరచింత,సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:** తెలంగాణ సాయుధ పోరాటంలో రజకార్లకు వ్యతిరేకంగా పోరాడిన చాకలి ఐలమ్మ పోరాటాలను మహిళలు ఆదర్శం గా తీసుకోవాలని రజక సంఘం అధ్యక్షుడు డ్రైవర్ శ్రీనివాసులు, కార్యదర్శి చాకలి కోరి శ్రీనివాసులు అన్నారు. శనివారం అమరచింత మండల కేంద్రంలో రజక నగర్‌లో తెలంగాణ సాయుధ పోరాటంలో యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అలాగే ఇండియన్ రెడ్‌క్రాస్ జిల్లా నాయకులు శ్యామ్ ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు సత్యం, రాములు, సవరన్న, రాజా, స్వామి, కోరి బాల్‌రామ్, ఎంకమ్మ, రాజమ్మ, జయమ్మ, తదితరులు ఉన్నారు.

## వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి..



**జల్లాఘనపురం,సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో శనివారం తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ 37వ వర్ధంతిని రజక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు విజయ్ ఆధ్వర్యంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. తెలంగాణ ప్రాంతంలో రజకుల వ్యతిరేకంగా పోరాడిన వీరవనిత ఐలమ్మ అని కొనియాడారు. ఐలమ్మ స్ఫూర్తిగా తెలంగాణ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. తెలంగాణ వీరులకు సమానంగా పోరాటపట్టిని చూయించిన వనిత అని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కృష్ణా నాయక్, జడ్పీటీసీ సామ్యా నాయక్, తెరాస పార్టీ నాయకులు సాయిలు, కమ్మరి గోపి, కుంచావు రమేష్, కుంచావు శివ, కె.శివ, తిరుపతయ్య, పేపర్ చెన్నయ్య, రామన్ గౌడ్ పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనం సందర్భంగా పోలీసుల తనిఖీలు



**మక్తల్,సెప్టెంబరు 10 ప్రభాతవార్త :** మక్తల్ పట్టణ కేంద్రంలో గణేష్ నిమజ్జనం సందర్భంగా జిల్లా ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బాంబు డిస్పోజల్ పోలీస్ బృందం, డాగ్ స్క్వాడ్ బృందాలు, వినాయక విగ్రహాల దగ్గర మెయిన్ చౌరస్తాలలో బస్టాండ్ ఏరియాలో, పెద్ద చెరువు దగ్గర తనిఖీలు నిర్వహించారు.

## గణనాథునికి పూజలు...

**గండీడ్,సెప్టెంబరు 10 ప్రభాతవార్త :** గండీడ్ మండలం ఆశిరెడ్డిపల్లి గ్రామంలో శనివారం వినాయక పూజలో జడ్పీటిసి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. గ్రామ పెద్దలు గోపాల్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ గోపాల్, నిరంజన్‌రెడ్డి, మాజీ ఎంపిటిసిలు మోహన్‌రెడ్డి, చంద్రయ్య, టిఆర్ఎస్ నాయకులు హనుమంతు, వెంకటయ్య, హర్షవర్ధన్, ఉప్పరి రామచంద్రయ్య, ఎస్సీ సెల్ నాయకులు భీమయ్య, అనంతయ్య, వినాయక కమిటి సభ్యులు భగవంతరెడ్డి, నవీన్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, నర్సిరెడ్డి, నరెందర్‌రెడ్డి, గ్రామపెద్దలు, యువకులు గణనాథుని పూజా వేడుకలో పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి

**ఇటిక్యాల సెప్టెంబర్10 ప్రభాతవార్త :** భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విమూక్తి కోసం పోరాడిన వీరవనితి చాకలి ఐలమ్మ 37వ వర్ధంతి సందర్భంగా శనివారం మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో సర్పంచు రవి ఆధ్వర్యంలో వీరవనిత చాకలి ఐలమ్మ చిత్రపటానికి ఘనంగా నివాళుర్పించారు. ఈ సందర్భంగా ఆమె చేసిన వీరోచిత పోరాటాన్ని గుర్తి చేసుకున్నారు. ఈకార్యక్రమంలో రజిత సంఘం నాయకుల తిమ్మప్ప, రామకృష్ణ, నాయకులు రాఘన్న, పెద్ద లక్ష్మన్న, ఆంజనేయులు, గుమ్మగోవర్ధన్, బ్రహ్మేశ్వర్ నాయుడు, నాగశేషులు తదితరులు పాల్గొన్నారు.

## 18న జిల్లాస్థాయి టార్గెట్ బాల్ క్రీడాకారుల ఎంపిక

**అచ్చంపేట అర్బన్,సెప్టెంబరు 10 ప్రభాతవార్త :** అచ్చంపేట మండలం దేవులతండా గ్రామంలోని క్రీడా మైదానంలో 18వ జిల్లాస్థాయి టార్గెట్ బాల్ ఎంపికలు నిర్వహిస్తున్నట్లు టార్గెట్ బాల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాబునాయక్ తెలిపారు.ఈ పోటీలో ఎంపికైన వారు ఈనెల 28 నుండి 30వ తేదీ వరకు అచ్చంపేట నియోజకవర్గ కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్‌లో రాష్ట్రస్థాయి ఎంపిక పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనేందుకు జిల్లా ప్రధానకార్యదర్శి బాబునాయక్ ఫోన్.9381241940ను సంప్రదించాలని కోరారు. క్రీడాకారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్రీడలో రాణించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకోవాలని పిలుపునిచ్చారు.

## సెల్‌ఫోన్ దొంగ అరెస్టు..

**గోపాల్‌పేట,సెప్టెంబర్10 ప్రభాతవార్త:** గోపాల్‌పేట బస్టాండ్ సమీపంలోని గణేష్ విగ్రహాల దగ్గర రాత్రి పడుకున్న వ్యక్తులతో సెల్ ఫోన్లు దొంగలించిన వ్యక్తి డి.సాయికుమార్‌ను అరెస్టు చేసి వనపర్తి కోర్టు లో హాజరు పరిచినట్లు ఎస్‌ఐ నవీద్ తెలిపారు.ఆగస్టు31న గణేష్ విగ్రహాల దగ్గర అర్ధరాత్రి 4 సెల్ ఫోన్లను లింగాల మండలానికి చెందిన సాయికుమార్ ఎత్తుకెళ్లడంతో బాధితులు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేయగా సాంకేతిక సహాయంతో సాయికుమార్‌ను అదుపులోకి తీసుకొని విచారించారు. శనివారం అరెస్టు చేసి వనపర్తి కోర్టులో హాజరుపరిచినట్లు ఎస్ఐ తెలిపారు.

## తెలంగాణ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ

**ఉప్పునుంతల,సెప్టెంబరు 10 ప్రభాతవార్త :** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు భూమికోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం నడుం బిగించిన మహనీయురాలు చాకలి ఐలమ్మ అని టిడిపి అచ్చంపేట నియోజకవర్గ ఇంఛార్జి మోపతయ్య అన్నారు. శనివారం మండల కేంద్రమైన ఉప్పునుంతల అంబేద్కర్ విగ్రహం వద్ద రజక సంఘం వారి ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 37వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి ఆయనతో పాటు టిఆర్ఎస్ సీనియర్ నాయకులు, అచ్చంపేట పాలశీతలీకరణ ఛైర్మన్ కట్ట గోపాల్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. అంతకు ముందు ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రజకసంఘం వారి ఆధ్వర్యంలో అతిథులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో రజక సంఘం నాయకులు గువ్వలోనిపల్లి మాజీ సర్పంచ్ కాశన్న, సభ్యులు చెంగల్వ కృష్ణయ్య, చిన్న నాగయ్య, మొగిలి జంగయ్య, గోవిందు, లక్ష్మయ్య, చెంగల్వ జంగయ్య, మొగిలి వెంకటయ్య, ఎంకాటి ఎల్లయ్య, చెంగల్వ సల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## రూ.8.35 లక్షల పలికిన గణనాథుడి లడ్డు ధర..

**వేలంలో దక్కించుకున్న మంగంపల్లి కి చెందిన కాంట్రాక్టర్ తూడి శ్రీనివాస్ రెడ్డి**



**పెద్దమండడి,సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ పరిధిలోని వాసవి శ్రీనిలయంలో వినాయకుడి లడ్డూ వేలం పాట నిర్వహించారు. లడ్డూ ధర రికార్డు స్థాయిలో రూ.8.35 లక్షలు పలకగా వనపర్తిజిల్లా పెద్దమండడి మండలం మంగంపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ కాంట్రాక్టర్ తూడి శ్రీనివాస్ రెడ్డి ఈ లడ్డును దక్కించుకున్నారు. హోరాహోరీగా జరిగిన వేలం పాటలో తాడిశెట్టి దయాకర్ పాల్గొనగా, చివరిగా తూడి శ్రీనివాస్ రెడ్డి అత్యధిక ధరతో వేలంలో పాల్గొని లడ్డు గెలుచుకున్నారు. వినాయకుడి ఆశీసుల వల్లే తాను లడ్డు పొందగలిగానని తూడి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ప్రజలందరిపై ఆ విఘ్నేశ్వరుడి ఆశీర్వాదం ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు.

## జననేత అనిరుధ్‌కు మద్దతుగా కాంగ్రెస్ కార్యకర్తలు

**రాజాపూర్,సెప్టెంబరు 10 ప్రభాతవార్త :** బాలానగర్ మండలం టిఆర్ఎస్ పార్టీ యూత్ వింగ్ మండల అధ్యక్షులు సుప్ప ప్రకాష్ అనే టిఆర్ఎస్ కార్యకర్త, కాంగ్రెస్ పార్టీ నాయకులు అనిరుధ్‌రెడ్డి వ్యక్తిగత జీవన విధానానికి సంబంధించిన కొన్ని ఫొటోలతో కూడిన దుశ్చర్యకు పాల్పడిన విషయంలో శనివారం రాజాపూర్ మండల పరిధిలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ముఖ్య నాయకులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులందరు కలిసి సమిష్టిగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, జడ్చర్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి జనుంపల్లి అనిరుధ్ మద్దతుగా సుప్పప్రకాష్ అనే వ్యక్తిపై రాజాపూర్ పోలీస్ వారికి కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. అనిరుద్ వ్యక్తిగత జీవితానికి భంగం కలిగించినందుకు సుప్ప ప్రకాష్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాజాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు పోలీసులను కోరారు. రాజకీయాలు చేయాలని కాని అవి ప్రజలకు మేలు జరిగే విధంగా ఉండాలని వారన్నారు. కార్యక్రమంలో రాజాపూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కె. వెంకట్‌నాయక్, కిసాన్‌సెల్ అధ్యక్షులు రమేష్‌రెడ్డి, కత్తెర కృష్ణయ్య, గోపినాథ్, యాదయ్య, దశ్రు నాయక , హీరు నాయక్, తిరుపతిరెడ్డి, గువ్వల లక్ష్మణ్, సాయి, గడ్డం శ్రీను, పలెల నర్సింహ, సంజీవ, మేగ్యనాయక్, కాంత్‌రెడ్డి, ధన్‌రాజ్, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## వీరవనిత ఐలమ్మ స్ఫూర్తిని కొనసాగిద్దాం

**మహబూబ్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :**భూమి కోసం, భుక్తికోసం, నిజాం నియంతృత్వ పాలన అంతం కోసం,వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతంగ పోరాటంలో కీలక పాత్ర పోషించిన వీరవనిత చాకలి ఐలమ్మ స్ఫూర్తిని కొనసాగించాలని సీపీఐఎం రాష్ట్ర నాయకులు కే.గోపాల్, జిల్లా కార్యదర్శి ఎ.రాములు అన్నారు. సాయుధ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ 37వ వర్ధంతిని శనివారం సీపీఐఎం జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న కాంగ్రెస్ దేశంలోని సంస్థానాల పాలనలో జోక్యం చేసుకోవద్దనే వైఖరితో నిజాం పాలనకు పరోక్ష మద్దతునిచ్చిందని విమర్శించారు.భూస్వాములకు, దొరలకు వ్యతిరేకంగా మట్టిమనుషులు వీరోచితంగా నిలబడి పోరాటం చేశారని, భూమిని, పంటలను కాపాడుకోవడానికి కమ్యూనిస్టుల ఆధ్వర్యంలోని ఆంధ్రమహసభలో చేరిపోరాటం నడిపారని గుర్తు చేశారు. కార్యక్రమంలో నాయకులు అనురాధ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్, నాయకులు మోహన్, భరత్, గాలెన్న, విష్ణు, భాను, జహంగీర్, సత్యం పాల్గొన్నారు.

## సుంకిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ప్రథమ వర్ధంతిలో పాల్గొన్న ఎమ్మెల్యే

**మహ్మదాబాద్,సెప్టెంబరు 10 ప్రభాతవార్త :** మహ్మదాబాద్ మండల పరిధిలోని చౌదర్‌పల్లి గ్రామానికి చెందిన సుంకిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్థంగా జిల్లాస్థాయి కబడ్డి పోటీలు ప్రారంభించిన పరిగి ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి కబడ్డి పోటీలను ప్రారంభించి కబడ్డి ఆడారు. సుంకిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి గ్రామానికి చెందిన సేవలను గుర్తుచేశారు. జడ్పీటిసి శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ నాయకులు గోపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కుటుంబ సభ్యులు వేణుగోపాల్‌రెడ్డి, కూతురు రాచరెడ్డి, గ్రామ సర్పంచ్ వెంకటమ్మ కిష్టయ్య, టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బిక్షపతి, మండల కోఆప్షన్ సలీం, అధ్యక్షులు గిరిధర్‌రెడ్డి, తిరుమల్‌రెడ్డి, దేవుజ చందర్ నాయక్, చెన్నయ్య, టిఆర్ఎస్ నాయకులు, యువకులు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన కబడ్డి ఆటగాళ్లు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ చేసిన పోరాట సేవలు మరువలేనివి

**చిన్నచింతకుంట,సెప్టెంబరు 10 ప్రభాతవార్త :** తెలంగాణ తొలిదశ పోరాట వీర వనిత చాకలి ఐలమ్మ 37వ వర్ధంతిని పురస్కరించుకుని శనివారం మండల పరిధిలోని పర్దీపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ కోటసుప్రియ చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా చిన్నచింతకుంట మండల కేంద్రంలో రజక సంఘం ఆద్వర్యంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి రజక సంఘం నాయకులు చాకలి వెంకటన్న, చాకలి కృష్ణయ్య, చాకలి రమేష్‌లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పర్దీపూర్ గ్రామ సర్పంచ్ కోట సుప్రియ మాట్లాడుతూ తెలంగాణ తొలిదశ ఉద్యమ పోరాటంలో వీరవనిత చాకలి ఐలమ్మ చేసిన సేవలు మరువలేనివి అని ఆమె తెలిపారు. కార్యక్రమంలో చాకలి శంకర్, చాకలి బుచ్చన్న, గోవిందు, చాకలి అశోక్, చాకలి వెంకటేష్, బాలరాజ్, చంద్రశేఖర్, నరసింహ, రఘు, ప్రశాంత్, నాగరాజు, శివ, బాలేశ్వరి, అలివేల, మాధవి పాల్గొన్నారు.

## ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

**వెల్దండ,సెప్టెంబర్10, ప్రభాతవార్త:**వెల్దండ మండల పరిధిలోని కుందారం తాండ గ్రామ పంచాయతీకి చెందిన గిరిజనడు సోమ్లనాయక్ గత కొన్ని నెలలుగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నాడు. రెక్కాడితే కానీ డొక్కాడని కుటుంబం చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గత వారం రోజుల క్రితం తాండ పర్యటనకు విచ్చేసిన ఐక్యత ఫౌండేషన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇవ్వడంతో శనివారం ఫౌండేషన్ సభ్యులు రమేష్‌నాయక్ సోమ్లనాయక్ కుటుంబాన్ని పరామర్శించి సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సమకూర్చిన రూ.25వేల ఆర్థిక సహాయాన్ని అందించి అన్ని విధాల అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో సభ్యులు చంద్రశేఖర్, భాస్కర్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## చేపల పెంపకంతో ఉపాధి:ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి



**భూత్పూర్,సెప్టెంబరు 10 ప్రభాతవార్త :** చేపల పెంపకం వల్ల మత్స్యకారుల కుటుంబాలకు జీవనోపాధి కలుగుతుందని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు సీఎం కెసిఆర్ ఏటా లక్షలాది చేప విత్తనాలను ప్రభుత్వం ద్వారా పంపిణీ చేసి గ్రామాల్లోని చెరువులు, కుంటలలో విరివిగా చేప పిల్లలను వదిలే ఏర్పాట్లు చేస్తున్నారని చెప్పారు. శనివారం భూత్పూర్‌లోని కథల్కాని చెరువులో మున్సిపల్ ఛైర్మన్ సత్తూరు బస్వరాజ్ గౌడ్, ఎంపిపి కదిరె శేఖర్‌రెడ్డి, జిల్లా మత్స్య సహకార సంఘం ఇంఛార్జి మానెమోని సత్యనారాయణ, తహసిల్దార్ చిన్నకిష్టన్నతో కలిసి చేప పిల్లల్ని వదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆల మాట్లాడుతూ గ్రామాల్లో చేపల వృత్తిదారులు, సన్న, చిన్నకారు రైతులను ఆదుకునేందుకు పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటి వైస్ ఛైర్మన్ సత్తూరు నారాయణగౌడ్, మత్స్యకార సంఘం మండల అధ్యక్షుడు గొడుగు వెంకట్‌రాజు, టిఆర్ఎస్ సీనియర్ నేత తోక మురళీధర్‌గౌడ్, సభ్యులు మల్లేష్, చంద్రమౌళి, పార్టీ నాయకులు దళితరత్న బోరింగ్ నర్సింహులు, గడ్డం రాములు, శ్రీనివాస్‌రెడ్డి, రాము రాథోడ్, బిక్యానాయక్, మేకల సత్యనారాయణ, శ్రీశైలం, మల్లేష్, యాదయ్య, గడ్డం ప్రేమ్, మండి ఆటో వెంకటయ్య పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే రాక

**ఉట్కూర్,సెప్టెంబరు 10 ప్రభాతవార్త :** నేడు ఉట్కూర్‌లో పాల్గొనేందుకు మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం మండలానికి రానున్నట్లు టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఓబులాపురం లక్ష్మారెడ్డి, కార్యదర్శి శివరామరాజు తెలిపారు.ఉదయం 9 గం.లకు మల్లేపల్లి, నాగిరెడ్డిపల్లిలో లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేస్తారని,11గం.లకు పెద్దపొర్లలో కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ, 12గం.లకు కొల్లూరు, సమిస్తపూర్‌లో,1.30గం.లకు పులిమామిడి గ్రామంలో ఆసరా పింఛన్‌ల పంపిణీ, 2.30 గం.లకు బిజ్వార్, కొత్తపల్లి, పాతపల్లి, మొగ్దుంపూర్, ఎర్గట్‌పల్లిలో ,4గం.లకు నిడుగుర్తితండా,లక్ష్మీపల్లి ఆసరా పింఛన్ల పంపిణీ చేస్తారని తెలిపారు. మండల నాయకులు, కార్యకర్తలు, జడ్పీటిసి, ఎంపిప, పిఎసిఎస్ అధ్యక్షులు ఆర్‌బి అధ్యక్షులు, మాజీ జడ్పీటిసి, మాజీ ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, తెరాస కార్యకర్తలు, వివిధ పార్టీ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## వాగులో కొట్టుకుపోయిన కాడెద్దు మృతి

**లింగాల,సెప్టెంబరు 10 ప్రభాతవార్త :** మండలంలో శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి చెన్నంపల్లి రోడ్డుపై వాగు శనివారం ఉదయం ఉధృతితో ఉప్పొంగి ప్రవహిస్తుంది. అప్పాయిపల్లి గ్రామానికి చెందిన మొల్ల జంగయ్య అనే రైతు చెందిన కాడెద్దు వాగులో కొట్టుకుపోయి పొలంలో చనిపోయిందని తనను ప్రభుత్వం ఆదుకోవాలని కన్నీరుమున్నీరయ్యారు.

# తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ..

**కల్వకుర్తి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:**తెలంగాణ వీరనారి, చాకలి ఐలమ్మ 36వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కల్వకుర్తి మున్సిపల్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హోంమంత్రి మహమూద్‌అలీ ముఖ్య అతిథిగా హాజరై ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్,ఎంపీ పోతుగంటి రాములు, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, జెడ్పీవైస్ ఛైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, మున్సిపల్ ఛైర్మన్ ఎడ్మసత్యం, టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోళి శ్రీనివాస్‌రెడ్డి, జెడ్పీటీసీ భరత్‌ప్రసాద్‌లతో కలిసి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా హోంమంత్రి మహమూద్ అలీ మాట్లాడుతూ భూమి కోసం, ముక్తి కోసం, పీడిత వర్గాల కోసం పోరాటం చేసి తెలంగాణ సాధన ఉద్యమంలో సైరన్ పూరించిన పోరాట స్ఫూర్తి ప్రధాత చాకలి ఐలమ్మ అని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో వీరనారి చాకలి ఐలమ్మ పాత్ర మరువలేనిదన్నారు. బందుకు చేతబట్టి దొరల గుండెల్లో సింహస్వప్నంలా గర్జించిన మహిళా చాకలి ఐలమ్మ అని ఆయన కొనియాడారు. రోకలి చేతబూని దోపిడి దొంగలను, భూస్వాములపై తిరుగుబాటు యుద్ధం చేసిందన్నారు. ఉద్యమ పోరు బాటలో అయినవాళ్లను అందరిని పోగొట్టుకున్న... అందరికి కుటుంబ సభ్యురాలిగా చాకలి ఐలమ్మ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. తెలంగాణ ప్రభుత్వం చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ షాహేద్, వైస్ ఎంపీపీ కొందూర్ గోవర్ధన్, టీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.



చాకలి ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న హోంమంత్రి మహమూద్ అలీ, నాయకులు

**వంగూరులో....**

భూస్వాముల చెరసాల నుంచి పేద ప్రజల విముక్తి కోసం ఒంటి చేతితో రజకారుల పాలనను ఎదురించి పోరాడిన వీరవనిత సాకలి ఐలమ్మ అని రజక సంఘం నాయకులు, సీపీఎం నాయకులు కొనియాడారు. సాకలి ఐలమ్మ 37వ వర్ధంతి సందర్భంగా వంగూరు మండల కేంద్రంలో రజక సంఘం, రంగాపూర్ గ్రామంలో టీఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో సాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం పస్తులుండి దొరల బానిసలుగా పనిచేస్తూ పిల్లలకు బుక్కెడు బువ్వ పెట్టలేని దీన స్థితిలో ఉన్న నిరుపేదలకు అండగా నిలిచి దున్నే వాడిదే భూమి అని, శ్రమించేవాడికే ఫలితం దక్కాలనే ఆశయంతో ముందుకు సాగి దొరల పాలనలో బలవుతున్న నిరుపేదలకు బుక్కెడు బువ్వను అందించేందుకు సాయుధ పోరాటంలో ముందడుగు వేసిన తొలి మహిళా చాకలి ఐలమ్మ అని వారు కొనియాడారు. నిరుపేద కుటుంబంలో పుట్టిన చాకలి ఐలమ్మ తమ తల్లిదండ్రులు దొరల బానిసత్వంలో అనుభవిస్తున్న కష్టాలను చూసి నా ప్రజలు బానిసలుగా బ్రతకవద్దు, కష్టాలు అనుభవించవద్దని ఉద్యమానికి ఊపిరి పోసి దొరల గడిలను బద్ధలు కొట్టి పేద ప్రజలకున్యాయం జరిగే వరకు పోరాటం చేసిందని గుర్తు చేశారు. కార్యక్రమంలో రజక సంఘం నాయకులు సాయిలు, పర్వతాలు, రాజన్న, శ్రీను, చక్రవర్తి, సుమన్, రాజు, సీఐటీయూ నాయకులు బాలస్వామి, జువ్వ కృష్ణయ్య, రాజారంగారావు, యాదగిరిరావు, మల్లేష్, రాఘవేందర్, అజయ్, శివ తదితరులు ఉన్నారు.

# మహబూబ్‌నగర్ పట్టణంలో అతిపెద్ద చెన్నై షాపింగ్ మాల్

**అంగరంగ వైభవంగా రేపే ప్రారంభం హాజరుకానున్న ప్రముఖ సినీ తారలు**



**మహబూబ్‌నగర్ టౌన్ సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:**రోజు రోజుకు జనాభా విస్తరిస్తుంది. పట్టణాలు పెరుగుతున్నాయి. జనాభాకు అవసరాలు పెరుగుతున్నాయి.పండుగలు, పెళ్లిల్లు, ఇతర ఏ శుభకార్యాల కైనా వస్త్రాలు,బంగారు ఆభరణాలు కొనుగోలు అనేది నిత్య జీవితంలో ప్రధానం అయింది.మెరుగైన ఆదాయం కల్గిన వారితోపాటు మధ్య తరగతి వర్గాలు తమ ఇల్లలో జరిగే వివిధ శుభకార్యాల అవసరాలకోసం హైదరాబాద్ వంటి ప్రాంతాల్లో కొనుగోలు చేస్తుంటారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అనేక రకాల షాపింగ్ మాల్స్ మారు మూల పట్టణాలకు విస్తరిస్తున్నాయి. ఇలాంటి తరుణంలో అతి పెద్ద షాపింగ్ మాల్స్ ఏర్పాటుకు ప్రస్తుతం మహబూబ్‌నగర్ పట్టణం వేదిక కానుంది. పట్టణంలోని క్లాక్ టవర్ దగ్గర 4 అంతస్తుల భవనంలో తెలంగాణలోనే అతిపెద్ద చెన్నై షాపింగ్ మాల్ ఈ నెల 12న ప్రారంభం కానుంది.ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో చెన్నై షాపింగ్ మాల్ రావడం వల్ల వస్త్రాలు, ఆభరణాల కొనుగోలు దారులకు కొంత ఊరట లభించనుందని అభిప్రాయం వ్యకమవుతుంది.ఈ షాపింగ్ మాల్‌లో సుమారు 600 మంది ఉపాధి పొందనున్నారు .హైదాబాద్ వంటి సుదూరప్రాంతాలకు వెల్లనవరం లేకుండానే లక్షలాది వెరైటీలతో కూడిన అన్ని రకాల వస్త్రాలు, బంగారు, వెండి ఆభరణాలు ఏర్పాటు చేయనున్నారు. ప్రారంభ కార్యక్రమానికి ప్రముఖ సినీ తార క్రితి శెట్టితో పాటు రాష్ట ఎక్సైజ్ క్రీడాశాఖ మంత్రి డాక్టర్ వీ.శ్రీనివాస్ గౌడ్,మహబూబ్‌నగర్ మున్సిపల్ ఛైర్మన్ కేసీ నర్సింహ్ములు పాల్గొననున్నారు.దేశ వ్యాప్తంగా 24 బ్రాంచీలు కలిగిన తమ సంస్థ తెలంగాణలో మొత్తం 14తోపాటు మహబూబ్‌నగర్ పట్టణంలో ఏర్పాటు చేయనున్న చెన్నై షాపింగ్ మాల్ 15 వది అని నిర్వాహకులు తెలిపారు.దాదాపు 9 లక్షల మంది జనాభాను సర్వేచేసి 82శాతం పేద మధ్యతరగతి ప్రజలకు వారి కొనుగోలు శక్తిని బట్టి నిర్ణయించిన ధరలకే వస్త్రాలు, ఆభరణాలు అందుబాటులో ఉంచామని తెలుపుతున్నారు. స్థానిక ప్రజల ఆర్థిక పరిస్థితికి అనుగుణంగా తక్కువ ధరలకే నాణ్యమైన వస్త్రాలు, ఆభరణాలను అందుబాటులో ఉంచామని పేర్కొంటున్నారు. గోల్డ్ సెక్షన్‌లో బ్యాంగిల్స్, చైన్స్, నెక్లెసెస్,హారాలు,మంగళసూత్రాలు,నల్లపూసలు, వడ్డాణాలు, చేతి వంకీలు,కమ్మలు, ఉంగరాలు వంటి బంగారు ఆభరణాలు, పట్టు, ఫ్యాన్సీ,కాటన్ చీరలు,సల్వార్ సూట్స్, గాగ్రూస్, పట్టుపావడ సెట్స్, చుడీదార్స్,ఫ్రాక్స్, వెస్టర్న్‌వేర్, జీన్స్, టీషర్ట్స్, బెర్ముడాస్, ధోతీ సెట్స్,ఎథ్నిక్ వేర్, ఫార్మల్‌వేర్, బ్లేజర్స్ అందుబాటులో ఉన్నట్లు పేర్కొంటున్నారు. అంతర్జాతీయ, జాతీయ సరికొత్త వెరైటీలను అతి తక్కువ ధరలకే అందుబాటులో ఉన్నాయని ప్రజలంతా సందర్శించి తమకు అవసరమైన వస్తువులు కొనుగోలు చేయాలని కోరుతున్నారు.

**వినాయక శోభయాత్ర నిమజ్జనం సందర్భ:గా**

# పోలీసులు అప్రమత్తంగా ఉండాలి : సిఐ సీతయ్య

**- సిసి కెమెరాలతో నిరంతరం పర్యవేక్షణ, విడియోగ్రఫీ ద్వారా రికార్డింగ్ - శోభాయాత్రకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు**

**- విధుల్లో ఉన్న పోలీసులు అప్రమత్తంగా ఉండాలి -జిల్లా ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు**



**నారాయణపేట,సెప్టెంబరు 10 ప్రభాతవార్త :** మక్తల్‌లో వినాయక నిమజ్జనం సందర్భంగా 120 మంది పోలీసులు, టిఎస్ఎస్‌పి, ప్లాటూన్స్, జిల్లా స్పెషల్ పార్టీ పోలీస్ ఫోర్స్‌తో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని సిఐ సీతయ్య తెలిపారు. మక్తల్ టౌన్‌లోని రాయల్ ఫంక్షన్ హాల్‌లో వినాయక బందోబస్తుకు వచ్చిన పోలీస్ అధికారులు, సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో సిఐ సీతయ్య మాట్లాడుతూ గణేష్ నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రజల క్షేమంకోసం ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండి అప్పగించిన విధులను అంకితభావంతో నిర్వహించాలని సిఐ తెలిపారు. నిమజ్జనం చేసే టాంక్ బండ్ వద్ద విధుల్లో ఉన్నవారు అప్రమత్తంగా ఉండాలని, విగ్రహాలు వేసే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, పిల్లలను చెరువు దగ్గరకి రానివ్వవద్దని తెలిపారు. పోలీసులు విధి నిర్వహణలో ఉన్నప్పుడు సంయమనం పాటించాలని ఎక్కడ డ్యూటీ వేస్తే అక్కడే ఉండి తమ కర్తవ్యాన్ని అంకితభావంతో నిర్వర్తించాలని సిఐ తెలిపారు. పోలీస్ ఫోర్స్‌ను, పికెట్స్ మొబైల్ పెట్రోలింగ్, ఫుట్ పెట్రోలింగ్, స్ట్రైకింగ్ ఫోర్స్,మండపాల దగ్గర మొదలగు విదులు నిర్వర్తించే వారు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో సిఐలు పర్వతాలు, నరేందర్, విజయభాస్కర్, అశోక్‌బాబు, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణలో కెసిఆర్ సుపరిపాలన దేశానికి ఆదర్శం

**-పేదింటి ఆడబిడ్డకు కళ్యాణలక్ష్మి వరప్రదాయిని -ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు**



**లింగాల,సెప్టెంబరు 10 ప్రభాతవార్త :** దేశంలో ఎక్కడా లేని సంక్షేమ అభివృద్ధి పథకాలను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి, అగ్రపథంలో తీసుకెళ్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్ సుపరిపాలన దేశానికి ఆదర్శమని, జాతీయ స్థాయిలో కెసిఆర్ నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. శనివారం లింగాల గ్రామ సచివాలయంలో మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 86 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ మానస పుత్రికగా చెప్పబడే కళ్యాణలక్ష్మి పథకం పేదింటి ఆడబిడ్డలకు వరప్రదాయిని వంటిదని, పేదల సంక్షేమం కోసం టిఆర్ఎస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తున్నదని అన్నారు. పేదింట్లో ఆడబిడ్డ పెళ్లి చేయడానికి పడే కష్టాలను, కన్నీళ్లను చూసి చలించిపోయిన ముఖ్యమంత్రి కెసిఆర్ దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతిష్టాత్మకంగా ఈ పథకాన్ని తీసుకుని వచ్చారని గుర్తు చేశారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం ద్వారా నిరుపేదలు సంతోషంగా ఆడబిడ్డల వివాహాలను చేస్తుండడం గర్వకారణమన్నారు.ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాల ఫలాలు రాష్ట్రంలోని ప్రతి ఇంటికి ఏదో ఒక రూపంలో అందుతున్నాయన్నారు.పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు వివిధ పథకాలకు రూపకల్పన చేసి విజయవంతంగా రాష్ట్రంలో అమలుచేస్తున్నారని వాటిని లబ్దిదారులకు వినియోగించుకుని ఆర్థికంగా బలోపేతం కావాలని పిలుపునిచ్చారు. పేదల పాలిట పెద్ద కొడుకులా వ్యవహరిస్తూ 57 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఆసరా పింఛన్ అందిస్తున్నారని, అర్హులైన ప్రతిఒక్కరికి పెన్షన్ వచ్చేలా చూస్తామన్నారు. కెసిఆర్ ప్రభుత్వం ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరిని ఆదుకోవడంలో తనదైన శైలిలో ముందడుగు వేస్తున్నదని కెసిఆర్ అనుభవం పాలన దక్షత దేశానికి అవసరమని జాతీయ స్థాయిలో నాయకత్వం వహిస్తే దేశ అభివృద్ధికి పాటుపడాలని, రాష్ట్రంలోని వివిధ జిల్లాల టిఆర్ఎస్ అధ్యక్షులు ఏకగ్రీవంగా తీర్మాణం చేసినట్లు చెప్పారు. అభివృద్ధి కోసం పాటుపడుతున్న ప్రభుత్వానికి ప్రతి ఒక్కరు అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి మాకం తిరుపతయ్య, సింగిల్‌విండో అధ్యక్షులు హనుమంతురెడ్డి, ఎంపిటిసి కెటి తిరుపతయ్య, లింగాల సర్పంచ్ కోనేటి తిరుపతయ్య, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు రవిశంకర్, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సుధీర్‌గౌడ్, తహసిల్దార్ మునీరుద్దిన్, ఎంపిడిఓ గీతాంజలి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం..

**ఆసరా పెంచన్ల పంపిణీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి**

**పాన్‌గల్,సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:**తెలంగాణలో టీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. పాన్‌గల్ మండలంలోని రేమొద్దుల, గోప్లాపూర్,శాఖాపూర్,తెల్లరాళ్లపల్లి తదితరగ్రామాల్లో నూతనంగా మంజూరైన ఆసరా పెన్షన్ల కార్డులను లబ్దిదారులకు ఎంపీపీ మామిళ్లపల్లి శ్రీధర్ రెడ్డి తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే బీరం మాట్లాడారు. తెలంగాణలో పేదల సంక్షేమానికి సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి ఆదుకుంటున్నారని అన్నారు. ఆసరా పథకం కింద నెలకు రూ.2016 అందిస్తుండంతో లబ్ధిదారులకు ఎంతో ఉపయోగపడుతున్నట్లు తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఇలాంటి పథకాలు ఎందుకు అమలు చేయడం లేదని ఎమ్మెల్యే ప్రశ్నించారు. పేదల కోసం నిరంతరం పాటుపడుతున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. పేదింటి ఆడబిడ్డల పెండ్లిళ్లకు కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకాల ద్వారా రూ.1లక్ష116 అందించి అండగా నిలుస్తున్నారని చెప్పారు. తెలంగాణ రాకముందు పింఛన్లు సరిగా ఇచ్చేవారు కాదని..ముఖ్యమంత్రిగా కేసీఆర్ అయినంకనే రూ.2016, 3016 ఇస్తున్నారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా పేదలు, రైతుల పక్షపాతిగా అనేక పథకాలు అలమలు చేసి అండగా నిలుస్తున్నారని అన్నారు. ఆసరా పెన్షన్లే కాకుండా రైతు బంధుతో ఎకరాకు రూ.10వేలు పెట్టుబడి సాయం అందిస్తూ ఆదుకుంటున్నట్లు తెలిపారు. గతంలో ఉన్న ఏ ప్రభుత్వం కూడా రైతుల గురించి ఆలోచించలేదని, ప్రస్తుతం రైతు చనిపోతే ఆ కుటుంబం రోడ్డున పడవద్దనే ఉద్దేశంతో ఒక గుంట భూమి ఉన్న రైతులకు కూడా రూ.5లక్షల భీమా పథకాన్ని వర్తింపజేసిన నాయకుగు కేసీఆర్ అని అన్నారు. ఎండాకాలం వచ్చిందంటే నీటి ఇబ్బందులు చాలా ఉండేవని మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి స్వచ్ఛమైన తాగునీటిని అందించి ఆడబిడ్డల నీటి కష్టాలు తీర్చిన ఘనత తెలంగాణ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మంజుల తిరుపతయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దామోదర్ రెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ ప్రసాద్ రావు, జడ్పీటీసీ లక్ష్మీచంద్రశేఖర్ నాయక్, ఉపసర్పంచ్ రాంబాబు, మండల తెరాస అధ్యక్షుడు రాము యాదవ్, ఎంపీడీఓ నాగేశ్వర్ రెడ్డి, పంచాయితీ రాజ్ ఏఈ సత్తయ్య, వివిధ గ్రామల ప్రజాప్రతినిధులు, టీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**కల్వకుర్తి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:**కల్వకుర్తి మండలం కుర్మిద్ధ గ్రామానికి చెందిన సంటి కృష్ణయ్య గత వారం రోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురై ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నాడు. నిరుపేద కుటుంబానికి చెందిన కృష్ణయ్య ప్రమాదంలో గాయపడటంతో కుటుంబ ఆర్థిక పరిస్థితి గురించి ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి దృష్టికి స్థానిక నాయకులు తీసుకెళ్లారు. స్పందించిన ఆయన ఫౌండేషన్ సభ్యులతో రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఫౌండేషన్ సభ్యులు బాధితుడిని పరామర్శించి 5వేల ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గణేష్, హసన్, బాలరాజు, శ్రీను, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## హోంమంత్రి కాన్వాయికి ప్లకార్డులతో వీఆర్ఎల నిరసన



**వెల్దండ, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:**కల్వకుర్తి మున్సిపాలిటి పరిధిలో ఓ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర హోంమంత్రి మహమూద్ అలీ తిరుగు ప్రయాణంలోకు హైదరాబాద్‌కు వెళ్తున్న క్రమంలో హైదరాబాద్-శ్రీశైలం జాతీయ ప్రధాన రహదారిపై వెల్దండ మండల కేంద్రంలో శనివారం తహసీల్దార్ కార్యాలయం ముందు ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వీఆర్ఎలు ప్లకార్డులతో నిరసన తెలిపారు.కార్యక్రమంలో వీఆర్ఎలు దయాకర్, బంగారి, సహదేవ్, గణేష్, రవి, అంజితో పాటు ఉన్నారు.

## భక్తి శ్రద్ధలతో వినాయకుడి శోభయాత్ర...

**వెల్దండ, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:**వెల్దండ మండల వ్యాప్తంగా శనివారం గణేష్ నిమజ్జనోత్సవ కార్యక్రమం మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో శోభయామనంగా నిర్వహించారు. నవరాత్రుల పాటు పూజలందుకున్న గణేషుడికి నిమజ్జనోత్సవం సందర్భంగా వాహనాల్లో తీసుకెళ్లి నిమజ్జనం కార్యక్రమానికి తరలించారు. భక్తులుభజనలు,కోలాటాలు,నృత్యాలు చేస్తూ గౌరి తనయుడిని గంగమ్మ ఒడికి చేర్చారు. కార్యక్రమంలో గ్రామ కోఆప్షన్ సభ్యులు యెన్నం కృష్ణారెడ్డి, సుధాకర్‌రెడ్డి, కిషన్‌రావు, వీరారెడ్డి, రాజేష్,వెంకటేష్,శ్రీనివాసాచారి,చెన్నయ్య,అరుణమ్మ, సరస్వతి, విజయమ్మ, లలిత, యాదమ్మ, దశరథ్‌రావు ఉన్నారు.

## వైభవంగా బ్రహ్మోత్సవాలు ప్రారంభం



**చిన్నచింతకుంట,సెప్టెంబరు 10 ప్రభాతవార్త :** మండల పరిధిలోని లాల్‌కోట గ్రామంలో ప్రతి ఏటా జరిగే శ్రీ ఆంజనేయ ఈశ్వర వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం శ్రీ ఆంజనేయ వెంకటేశ్వర స్వాములకు వెండి ఆభరణాలతో అలంకరణ, శివాలయంలో అభిషేకాలతో పాటు అలంకరణ నిర్వహించారు. బ్రహ్మోత్సవాలకు చుట్టు పక్కల గ్రామాల నుండి భక్తులు భారీగా అధిక సంఖ్యలో తరలివచ్చారు. మూడు రోజులుగా జరిగే ఈ బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఘట్టమైన శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం నుంచి రథోత్సవం, నందికోళ్ల సేవ, శివాలయంలో అగ్నిగుండం, తెల్లవారుజామున పూజా కార్యక్రమాలు జరగనున్నాయి. కార్యక్రమాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు. బ్రహ్మోత్సవాలు జరిగే మూడు రోజుల పాటు అఖండ భజనలు జరుగుతాయని భజన మండలి సభ్యులు తెలిపారు. అదేవిధంగా కురువ సంఘం ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు మూడు రోజులపాటు అన్నదానం ఏర్పాటు చేయడం జరుగుతుందని వారు తెలిపారు.

